# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శనివారం, 23 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 108 పేజీలు 08 వెల : 6/-


## మత్స్యశాఖకు ఇన్‌లాండ్ స్టేట్ అవార్డు

**సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




తెలంగాణ రాష్ట్రం 2024 సంవత్సరానికి ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును గెలుచుకుని గర్వంగా నిలిచింది. ఈ అవార్డు 2024లో మత్స్యశాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధి దృష్టికోణాన్ని గుర్తించి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అందుకున్నారు. ఈ అవార్డును మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, మత్స్యశాఖ డైరెక్టర్ ప్రియాంక ఆల అందుకున్నారు. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి అధికారికంగా అందించారు. తెలంగాణ మత్స్యశాఖ దేశంలో అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రంలో 5,901 మత్స్య సహకార సంఘాలు 4,13,120 సభ్యులతో పనిచేస్తున్నాయి. డిసెంబర్ 2023 నుండి 225 కొత్త సంఘాలను ఏర్పాటు చేసి, 8,069 కొత్త సభ్యులను చేర్చడం ద్వారా సహకార సంఘాల విస్తరణను బలోపేతం చేసింది. బీమా పథకంలో

మిగతా 8లో..

## మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



6లో..

# అదానీతో అన్ని ఒప్పందాలనూ రద్దు చేయాలి

### స్కిల్ యూనివర్సిటీకి ఆయన ఇచ్చిన రూ.100 కోట్లను తిరిగి ఇచ్చేయాలి : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అంతర్జాతీయ స్థాయిలో అదానీ ముడుపుల వ్యవహారం మరోసారి బయటపడిన నేపథ్యంలో ఆయనకు చెందిన వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలనూ రద్దు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక్కడ ఏర్పాటు చేయబోతున్న స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని సైతం తిరిగి ఆయనకు ఇచ్చేయాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో శాసనసమండలిలో బీఆర్ఎస్ నేత మధుసూదనాచారి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తదితరులతో కలిసి కేటీఆర్ మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో సైతం అదానీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నించారనీ, కానీ ఆయన వ్యవహారం తెలిసిన తాము



మిగతా 8లో..



### ఫార్మాసిటీలో పరిశ్రమల ఏర్పాటుకు దిగ్గజ సంస్థల ఒప్పందాలు..

**12,490 మందికి ఉద్యోగ అవకాశాలు**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు హర్షం**

## రూ. 5,260 కోట్ల పెట్టుబడులు..

# 12,490 ఉద్యోగాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ముచ్చర్లలో ఏర్పాటు చేయనున్న కాలుష్య రహిత ఫార్మాసిటీలో రూ.5,260 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఆరు దిగ్గజ ఫార్మా సంస్థలు డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, అరబిందో ఫార్మా, హెటెరో ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, ఎంఎసఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్ సిద్ధమయ్యాయి. ఈమేరకు శుక్రవారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయా సంస్థల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన కంపెనీలు భారీ పెట్టుబడులు పెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ పెట్టుబడులతో ఫార్మా రంగంలో కొత్తగా 12,490 మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. “టీకాలు, ఔషధాల తయారీలో హైదరాబాద్ ఇప్పటికే ప్రపంచ రాజధానిగా కొనసాగుతోంది. తాజా ఒప్పందం ఫార్మా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. రాష్ట్రంలో ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది” అని సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన గ్రీన్ ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. తాజా ఒప్పందాల ప్రకారం.. ఎంఎసఎన్ లాబోరేటరీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌తో పాటు ఆర్అండ్‌డీ సెంటర్ నెలకొల్పనుంది. అరబిందో ఫార్మా, లారస్ ల్యాబ్స్.. ఫార్ములేషన్ యూనిట్లను నెలకొల్పుతాయి. గ్లాండ్ ఫార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్‌స్టాన్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటెరో ల్యాబ్స్.. ఫినిషడ్ డోస్, ఇంజెక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది. మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించడంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా.. ఈ ఒప్పందాలతో రాష్ట్రంలో ఫార్మా పరిశ్రమ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

# స్పీకర్‌దే తుది నిర్ణయం

- సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన డివిజన్ బెంచ్
- ఎమ్మెల్యేల అనర్హత కేసులో హైకోర్టు తీర్పు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై తగిన నిర్ణయం తీసుకోవాల్సింది స్పీకరేనని హైకోర్టు తేల్చి చెప్పింది. రాజ్యాంగం ప్రకారం స్పీకర్ తన విధులను నిర్వహించాలని పేర్కొంటూ కీలక తీర్పును వెలువరించింది. రాజ్యాంగం లోని పదో షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్‌గా స్పీకర్‌కు లభించిన అధికార విధులను తగిన సమయంలోగా పూర్తి చేయాలని కోరింది. ఐదేళ్ల శాసనసభ్యుల పదవీ కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్లపై విచారణ పూర్తి చేయాలని చెప్పింది. రాజ్యాంగ నిర్దేశాలను పరిగణనలోకి తీసుకుని అనర్హత పిటిషన్లపై తగిన సమయంలో విధిగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఐదేండ్ల అసెంబ్లీ గడువును కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టేందుకు షెడ్యూల్‌ను నాలుగు వారాల్లోగా ఖరారు చేయాలంటూ సెప్టెంబర్ 9న హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ద్విసభ్య ధర్మాసనం కొట్టేసింది. స్పీకర్ ముందు పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా కోర్టులు జోక్యం చేసుకోబోవని తేల్చి చెప్పింది. రాజ్యాంగపరంగా స్పీకర్‌ది అత్యున్నత స్థాయి పదవనీ, ఆ పదవిలో విధులు నిర్వహించే వారికి కోర్టులు ఉత్తర్వులు జారీ చేయబోవని స్పష్టం చేసింది. రాజ్యాంగ బద్ధంగా స్పీకర్ రూల్ ఆఫ్ లా మేరకే విధులు నిర్వహిస్తారనీ, అయితే, పిటిషన్లపై విచారణ పూర్తి చేసే బాధ్యత ఆయనదేనని వెల్లడించింది.

## నేడు మహారాష్ట్ర, జారండ్ ఎన్నికల ఫలితాలు



**ఓట్ల లెక్కింపునకు ఈసీ ఏర్పాట్లు.. అధికారంపై కూటముల ధీమా**

**మహారాష్ట్రలో సిఎం పీఠంపై ఎవరికి వారే ప్రకటనలు**

న్యూఢిల్లీ : మహారాష్ట్ర, జారండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెల్లడికి రంగం సిద్ధమైంది. నేడు ఓట్ల కౌంటింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో ప్రక్రియ ప్రారంభం కానుంది. 9 గంటల నుంచి ఫలితాల వెల్లడి ప్రారంభమవుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. జారండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగగా, మహారాష్ట్రలో 20న ఒకే విడతలో 288

మిగతా 8లో..

## పండగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు

**ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలి**

**ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం సభ**

**డిసెంబర్ 7, 8, 9 ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్, లేజర్ షో**

**రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

8లో..

## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని డిసెంబర్ 9న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. శుక్రవారం విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన పనులను సీఎం పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న కూలీలను పలకరించారు. పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సౌత్ కరోలినా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ జే.ఏ ఏరియల్ మూర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

TIMES OF VARTHA (23-11-2024)MAA_times of varha main (13-2).qxd 11/23/2024 6:12 AM Page 2

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-11-2024
2

## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటాం



### జిల్లా సహకార సంఘాల అధికారి శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలోని సహకార సంఘాన్ని శుక్రవారం జిల్లా సహకార సంఘాల అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. కల్దుర్కి సొసైటీలో రికార్డుల తనిఖీతో పాటు ధాన్యాన్ని పరిశీలిస్తూ కొనుగోలు వివరాలను తెలుసుకున్నారు. రైతుల నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 60 శాతం మంది రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులు జమచేశామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా రైతులకు బోనస్ డబ్బులు సైతం జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్ చారి,సొసైటీ సిబ్బంది, రైతులు,తదితరులు ఉన్నారు.

## 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

- రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- నందిపేట, డొంకేశ్వర్ లో కొనుగోలు కేంద్రాలు పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఖరీఫ్ – 2024 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలు ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిసెంబర్ మొదటి వారం లోపు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నందిపేట మండల కేంద్రంతో పాటు డొంకేశ్వర్ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. కేంద్రాలలో మౌలిక సదుపాయాలను, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. కాంటా సందర్భంగా ఒక్కో బస్తాలో ఎంత ధాన్యం తూకం చేస్తున్నారు, బస్తాలపై కొనుగోలు కేంద్రం వివరాలు, ధాన్యం రకం తదితర వివరాలను పొందుపరుస్తున్నారా లేదా అన్నది గమనించారు. రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట ఏమైనా కోతలు విధిస్తున్నారా అని ఆరా తీయగా, ఈ సీజన్లో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎలాంటి కోతలు అమలు చేయడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేవని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ సజావుగానే జరుగుతోందని సంతృప్తి వెలిబుచ్చారు. కొనుగోలు కేంద్రాలు వద్ద రైతులు నిరీక్షించకుండా క్రమపద్ధతిలో ధాన్యం బస్తాలను తూకం జరిపించాలని, వెంటదివెంట ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. సన్న ధాన్యానికి సంబంధించి సంపూర్ణ వంటి రకాలను సైతం మండల వ్యవసాయ అధికారి ధృవీకరణతో ఫైన్ వెరైటీ కింద కొనుగోలు చేయవచ్చని సూచించారు. జిల్లాలో ఈసారి 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించామన్నారు. నిర్ణీత గడువులోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని, సన్నలకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు సైతం రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అవుతున్నాయని వివరించారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా అందరి సహకారంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బంది ఉంటే ట్రాన్స్ కో సిబ్బందికి తెలపండి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ శాఖ డీఈ ముక్త్యార్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణం బేలాల్ తర్ఫా లో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద ఉండే ట్రాన్స్ ఫార్మర్ లు, బోరు కలెక్షన్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ సర్వీస్ వైరును ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, రాత్రి వేళల్లో విద్యుత్ ఇనుప డబ్బాలను ముట్ట వద్దని తెలిపారు. రైతులకు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ నాగేష్ కుమార్,ఏఈ నాయిని కృష్ణ, ఎఫ్ఎం గంగాధర్, ఎల్ఐ జనార్ధన్, లైన్మెన్లు, జేఎల్ ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించండి

### పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గణేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కబ్జా అయిన తెలంగాణ యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకొని కబ్జాదారుల నుంచి రక్షించాలని, యూనివర్సిటీ చుట్టూరా ప్రహరీగోడ నిర్మించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పిడిఎసు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.., విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు 2006లో ఐక్యంగా పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిచ్ పల్లిలో తెలంగాణ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. 574 ఎకరాల భూములను అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించారన్నారు. తే.యు. భూముల్లో 54 ఎకరాలను తమ సొంత భూములని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రికార్డులతో భూమిని కాజేయాలని చూస్తే, అప్పటి మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరప్రసాద్ లు సీరియస్ గా స్పందించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలికిన ఎమ్మార్వో రవి కుమార్ ను సస్పెండ్ చేశారన్నారు. ఈ భూములను దక్కించుకోవాలని రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు కోర్టుకు వెళితే కోర్టు సైతం తెలంగాణ యూనివర్సిటీకి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఈ 54 ఎకరాల తె.యూ. భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల, కబ్జాదారుల నుంచి కాపాడి పూర్తిస్థాయిలో తెలంగాణ యూనివర్సిటీకి అప్పగించాలని కోరారు. ఈ కేసులో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని యూనివర్సిటీ భూమిని పరిరక్షించేలా తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకు జిల్లా కలెక్టర్ గా బాధ్యత తీసుకోవాలని కోరినారు. అదేవిధంగా భూమిని స్వాధీనపర్చుకొని యూనివర్సిటీ చుట్టూరా ప్రహరీగోడ నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పిడిఎసు నాయకులు తరుణ్, మహేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాక్లూర్ గ్రామంలో పంపిణి చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి ఆదేనుసారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. బాధితులు ఆరోగ్యం సరిగా లేక కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉండి చికిత్స తీసుకున్న వారు, ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేసుకోగా బాధితకు లభించిన 9 చెక్కులను బాదితుల ఇంటికి వెళ్లి బిజెపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ కులకర్ణి, మాక్లూర్ మండల ఓబీసీ ప్రధాన కాయదర్శి తిరుమల నరేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు హన్మగౌడ్, బిజెపి కార్యకర్త నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అలుక కిషన్‌కు దేశ్ రత్న అవార్డు

### రతన్ టాటా జ్ఞాపకార్థం అవార్డు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అలుక కిషన్ తన అత్యుత్తమ సేవకు సామాజిక గుర్తింపుగా ప్రతిష్టాత్మక దేశరత్న అవార్డుతో సత్కారం లభించింది. ప్రముఖ సామాజిక కార్యకర్త, పరోపకారి అలుక కిషన్, సాంఘిక సంక్షేమానికి చేసిన విశేష కృషికి ప్రతిష్టాత్మక దేశరత్న అవార్డుతో సత్కరించబడ్డారు. ఈనెల 21న ఢిల్లీలో జరిగిన గొప్ప వేడుకలో అందించబడిన ఈ అవార్డు సామాజిక కార్యరంగంలో భారతదేశం అత్యున్నత గుర్తింపులలో ఒకటి, దివంగత గొప్ప సామాజిక కార్యకర్త రతన్ టాటా జీ జ్ఞాపకార్థం ఈ అవార్డు అందజేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవానికి ప్రముఖ మంత్రులు, బాలీవుడ్ తారలు, సామాజిక కార్యకర్తలు, పారిశ్రామిక వేత్తలు, మేధావులు ఈ విశిష్ట సమావేశానికి హాజరయ్యారు. భారతదేశం అంతటా అట్టడుగు వర్గాల జీవితాలను మెరుగుపరచడంలో మిస్టర్ కిషన్ తిరుగులేని నిబద్ధతను ప్రశంసించారు. రెండు దశాబ్దాల పాటు సాగిన అతని పని, విద్య, ఆరోగ్య సంరక్షణ, స్థిరమైన అభివృద్ధిలో వివిధ కార్యక్రమాల ద్వారా వేలాది మందిని ప్రభావితం చేసింది. అభివృద్ధి బాటలో నడిపించింది. కిషన్ తన ప్రసంగంలో, భారతదేశం యొక్క సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్య ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ తన గురువులు, సహచరులు, తాను పనిచేసిన సంఘాలకు కిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ అవార్డు నాతో పాటు పనిచేసిన ప్రతి వ్యక్తికి చెందుతుంది.. అవార్డు గ్రహీత కిషన్**

ఈ గుర్తింపు నాది మాత్రమే కాదు, జీవితాలను మార్చడంలో నాతో పాటు పనిచేసిన ప్రతి వ్యక్తికి చెందినది అని ఆయన చెప్పారు. దేశ్ రత్న అవార్డు, దిగ్గజ పరోపకారి రతన్ టాటా పేరు మీద దేశ సామాజిక నిర్మాణానికి గణనీయమైన, శాశ్వతమైన కృషి చేసిన వ్యక్తులను గౌరవించటానికి ప్రయత్నిస్తుందన్నారు. సామాజిక న్యాయం, సమాజ అభ్యున్నతికి అంకితమైన కొత్త తరం మార్పుదారులను ప్రేరేపించడం ఈ అవార్డు లక్ష్యం అన్నారు. మిస్టర్ కిషన్‌కు దేశ్ రత్న అవార్డు లభించడం సామాజిక మార్పులో భారతదేశ ప్రముఖ స్వరంలో ఒకరిగా, అసంఖ్యాక పేద వర్గాలకు ఆశాజ్యోతిగా అతని స్థానాన్ని మరింత పటిష్టం చేసింది.

## వంటగదులను పరిశీలించిన ఆరోగ్య సూపర్వైజర్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

వంటగదులను ఆరోగ్య సూపర్వైజర్ పరిశీలించారు. మాక్లూర్ మండల చిన్నాపూర్ ప్రాథమిక పాఠశాల వంటగదిని అలాగే అంగన్వాడి వంటగదిని. కల్లడి ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్య ఆరోగ్య సూపర్వైజర్ ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వంటచేసే వంట మనుషులకు తగిన పలు సూచనలు చేశారు. వంట చేసే పాత్రను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,శుభ్రత పాటించినపుడే విద్యార్థులంతా ఆరోగ్యం ఉంటారని తెలియజేశారు. వైద్య ఆరోగ్య సూపర్వైజర్ ప్రభాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్,ఉపాధ్యాయులు సునంద, కె వి రమణచారి, ఆశ వర్కర్, అంగన్వాడీ టీచర్స్, వంటవారు తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన డిఇఓ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కమ్మర్పల్లి మండలంలోని ప్రాథమిక, ఉన్నత తనిఖీ చేశారు. నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్పల్లి మండలంలోని ఉప్పులూరు ఎంపీపీ ఎస్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలను తనిఖీ చేసి తరగతి గదుల్లోల ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా బోధన విధానాలను తెలియజేస్తూ దిశా నిర్దేశం చేశారు. అనంతరం వంటగదిలో ఉన్న ముడి సరుకు, బియ్యం తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.

## పార్లమెంట్ సమావేశాల్లో 16 బిల్లులు

న్యూఢిల్లీ : సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఐదు కొత్త బిల్లులతో సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు కేంద్రం వక్ఫ్ బిల్లుతో సహా 16 బిల్లులకు జాబితాను సిద్ధం చేసింది. ఈ సమావేశాల్లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తన నివేదికను సమర్పించిన తరువాత, ఉభయ సభల పరిశీలన, ఆమోదం కోసం వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లుకూ జాబితా చేసింది. ఐదు కొత్త బిల్లులతో పాటు సహకార యూనివర్సిటీ ఏర్పాటుకూ బిల్లును ప్రవేశపెట్టనుంది. అయితే గత వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన తరువాత జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిన వక్ఫ్(సవరణ) బిల్లుపైనే అందరి దృష్టి ఉండనుంది. శీతాకాల సమావేశాల మొదటి వారం చివరి రోజున ప్యానెల్ తన నివేదికను సమర్పించడం తప్పనిసరి.

## స్టేట్ లెవెల్ సాఫ్ట్ బాల్‌కు ఆర్మూర్ నారాయణ విద్యార్థి రిషీ ఆత్రేయ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం




తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఆర్మూర్ లోని నారాయణ హై స్కూల్ విద్యార్థి రిషి ఆత్రేయ ఎంపికయ్యాడు. ఈ నెల 23, 24 తేదీలలో మెదక్ జిల్లాలోని మాసాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 9వ రాష్ట్ర స్థాయి సబ్ జానియర్ సాఫ్ట్ బాల్ బాయిర ఛాంపియన్ షిప్ రిషి ఆత్రేయ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఆర్మూర్ నారాయణ హై స్కూల్ విద్యార్థి రీషీ అత్రేయ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపీగా రావడం వెనుక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్, మీనాల కృషి ఎంతో ఉందని యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని తెలంగాణ నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏటీఎం శివాజీ పాటిల్ , ప్రిన్సిపల్ రజనీ కుమారి, ఉపాధ్యాయ బృందం అభినందించి హర్షం వ్యక్తం చేశారు .

## పెగడాపల్లిలో శ్రీ మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో శ్రీ మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవాలు నేటి నుండి ప్రారంభమై ఈ నెల25న విగ్రహ ప్రతిష్టాపనతో ముగుస్తుందని,మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమాలు శ్రీ వేద పండితులు బ్రహ్మ శ్రీ మందపెల్లి మహేశ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులు నిర్వహించే కార్యక్రమాలలో స్వామిజీలు ,కళాకారులు పాల్గొంటున్నట్లు గ్రామ,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులందరూ ప్రతిష్టాపన కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు

# ఆన్లైన్ లో సర్వే వివరాల నమోదులో తప్పిదాలు చేయొద్దు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నందిపేట మండల పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, ఏవైనా ఉత్పన్నం అయితే, అధికారుల దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

# బోధన్ డివిజన్‌లో 93శాతం సర్వే పూర్తి..



### సబ్ కలెక్టర్ వికాస్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ డివిజన్ లో సమగ్ర కుటుంబ సర్వే 93శాతం పూర్తి అయినట్లు సబ్ కలెక్టర్ వికాస్ మహతో పేర్కొన్నారు. మిగతా సర్వేను తొందరగా పూర్తి చేసేందుకు ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. శుక్రవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో పత్రిక విలేకరులకు సర్వే వివరాలు వెల్లడించారు. బోధన్ డివిజన్ లో గురువారం నాటికి 93.12 శాతం సర్వే పూర్తయిందని, మిగతా సర్వేను సైతం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. సర్వే కోసం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించి సమగ్ర కుటుంబ సర్వే త్వరగా పూర్తయ్యేలా ప్రజలు సహకరించాలని కోరారు.

### డాటా ఎంట్రీ ప్రారంభం..

బోధన్ డివిజన్ లో శుక్రవారం నుండి డాటా ఎంట్రీ ప్రారంభించడం జరిగిందని సబ్ కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చి సిద్ధం చేశామన్నారు.

# కమ్మర్పల్లి మండలంలో మధ్యాహ్న భోజనం చేసిన డీఈవో

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్పల్లి మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ మండలంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా ఉప్పులూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్, కమ్మర్పల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మోర్తాడ్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం తీరును పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# జడ్జీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు లకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృదం వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాకోర్టు ప్రాంగణంలోని జడ్జిల చాంబర్లలో కలిసి పూలమాలలు, స్వీట్స్ అందజేసి చిరకాలం చిరంజీవులుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బార్ అండ్ బెంచ్ మధ్య చాలా మంచి సమన్వయం ఉన్నదని, అది భవిష్యత్ కాలంలో కొనసాగి కక్షిదారులకు న్యాయసేవలు మరింత విస్తరించాలని జగన్ ఆశించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంచిపేరు ఉన్నదని, న్యాయవాద సమాజం సహకారంతో కక్షిదారులకు చట్టసం బందిత విషయాలలో ఎలాంటి సమస్యలు లేవని జిల్లాజడ్జి సునీత, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు అన్నారు. నిజామాబాద్ బార్ అనే కుటుంబ సభ్యుల మధ్య మేము ఇమిడి పోయి ప్రజలకు న్యాయవ్యవస్థ పనితీరును విస్తరించుకున్నామని వారు తెలిపారు. జగన్ వెంట చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, న్యాయవాదులు ఆర్.ఎస్.ఎల్ గౌడ్, ఆశా నారాయణ, వినయ్ కుమార్, బిట్ల రవి, చిన్న నాయక్, అపూర్వ, ఉదయ కృష్ణ, ప్రమోద్, శుభం, చుక్కబొట్ల రాజు, కేశవరావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థి విష్ణు చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు తొలికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి విష్ణు చైతన్య ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ గంగ మోహన్ తెలిపారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో విష్ణు చైతన్య అద్భుత ప్రతిభను ప్రదర్శించి జిల్లా జట్టులో చోటు సాధించాడు. దీంతో ఈనెల 23, 24 తేదీలలో మెదక్ జిల్లాలోనీ మాసాయిపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరగనున్న 9వ సబ్-జూనియర్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థి బి. విష్ణు చైతన్య ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విష్ణు చైతన్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత, కృష్ణ, మాలతి, గౌతమి, పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అభినందించారు.

# మైలారం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మైలారం గ్రామంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీను నాయక్ మొబైల్ వ్యాన్ ద్వారా డాక్టర్ మౌనిక తో కలిసి దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో దాదాపుగా 120 మంది విద్యార్థులు, 20 మంది గ్రామ ప్రజలు దంత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శీను నాయక్ మాట్లాడుతూ దంతాల పరిరక్షణ విషయంలో అశ్రద్ధ వహించవద్దని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా అదంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. ఏమైనా దంత సమస్యలు ఉంటే సంప్రదించాలన్నారు. అదేవిధంగా దంతాలను శుభ్రపరచుకునే విధానాలను ప్రయోగాత్మకంగా సూచించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రాజెక్ట్ చైర్మన్ రొటేరియన్ టి. రాంప్రసాద్ కు, ఈ సేవనే కాకుండా ప్రతి గ్రామానికి మొబైల్ వ్యాన్ పంపిస్తున్న డాక్టర్ శ్రీను నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్, ప్రాజెక్ట్ చైర్మన్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# 2005 నుంచి సుమారు 130కి పైగా వివాహాలు

### ఈ ప్రక్రియ యధావిధిగా కొనసాగుతుంది

### సామూహిక వివాహాలు ఎంతో సంతోషాన్నిస్తున్నాయి

### నిజామాబాద్ నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత 2005 సంవత్సరం నుంచి నేటికీ సుమారు 130 కి పైగా పేదలకు వివాహాలు నిర్వహించానని, ఈ వివాహాలు తనకు ఎంతో సంతోషాన్నిస్తున్నాయని నిజామాబాద్ నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. శుక్రవారం ఆయన 53వ పుట్టినరోజు సందర్భంగా తన నివాస గృహం వద్ద రెండు పేద జంటలకు ఘనంగా వివాహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం సామూహిక వివాహాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో గత 2005వ సంవత్సరం నుంచి ఈ సంవత్సరం వరకు సుమారు 130 కి పైగా సామూహిక వివాహాలు నిర్వహించామన్నారు. సమాజంలో ఉన్న పేద ప్రజల కోసం తన వంతు బాధ్యతగా ఈ సామూహిక పేద ప్రజల వివాహాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తానన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్, నాగారం ప్రాంతాల ప్రజలతో ఉన్న సుమారు 30 నుంచి 40 సంవత్సరాల అనుబంధం ఆ ప్రాంత ప్రజలతో ఉండటంతో ఈ వివాహాల ప్రక్రియను కొనసాగిస్తున్నానన్నారు. ముఖ్యంగా ఇలాంటి సామూహిక వివాహాలు నిర్వహించడంతో ఎంతో మందిని కలుసుకునే అవకాశం కలుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పేద ప్రజలకు వివాహాలు నిర్వహిస్తున్నందున ఆ కుటుంబ సభ్యులు, దంపతులు సంజయ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కులకర్ణి, సాయిలు, ఆకుల చిన్న రాజేశ్వర్, రాము, వెంకట్, సాగర్, అనిల్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో యువత ఆదర్శవంతంగా ఉండాలి

### సూర్య ఆరోగ్య సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి రాజేంద్రకుమార్ విక్రమ్..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామభివృద్ధికి యువత ముందుండాలని,మంచి పనులు చేస్తూ యువత ఆదర్శవంతంగా ఉండాలని సూర్య ఆరోగ్య సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి రాజేంద్రకుమార్ విక్రమ్ పేర్కొన్నారు.ఎడపల్లి మండలంలోని ఏఆర్పి క్యాంపు గ్రామంలో సూర్య ఆరోగ్యసంస్థ, ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సౌజన్యంతో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు వ్యాధులకు సంబందించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజేంద్రకుమార్ విక్రమ్ మాట్లాడుతూ... గ్రామాల్లో యువత గ్రామభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి ఆరోగ్య శిభీరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతీ గ్రామంలోయువత ఆదర్శవంతంగా వ్యవహారించాలని, దీనికి తమ సంస్థ అన్నిరకాలుగా తొడ్పాటును అందజేస్తుందని అన్నారు.అలాగే ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.షాహిస్తా ఫిర్దౌస్ మాట్లాడుతూ...చలి పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలకు, వృద్ధులకు పలు సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదముందని,ఇలాంటి వాటినుంచి కాపాడు కొనేందుకు ప్రజలకు అవగాహన సైతం కల్పిస్తున్న మన్నారు.అలాగే జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధులకు సంబంధించి పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జ్వరం రాగానే రోగులు డాక్టర్లను సంప్రదించకుండానే యాంటీబయటిక్ మందులనువాడుతున్నారని,ఇది సక్రమమైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి వాటిపై అవగాహన కల్పించడానికే ఆరోగ్య శిభీరాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ సాద్విక, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్,ఛత్రపతి యూత్ సభ్యులు,ఆప్తమెట్రిస్ట్ శ్రీకాంత్, సమీర్, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు,ఈ శిబిరంలో పాల్గొన్నారు.

# వసతి గృహాలలో విద్య, వైద్యం, సానిటేషన్, భోజన వసతిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### మండల ప్రత్యేక అధికారులు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని వసతి గృహాల ఇన్చార్జిలతో వసతి గృహాల నిర్వహణపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను ప్రతినిత్యం సందర్శిస్తూ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న (126) సంక్షేమ గృహాలు లో క్రమం తప్పకుండా జరిగే తనిఖీలు నిర్వహించాలని, చలికాలం దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్య, వైద్యం, సానిటేషన్, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని సూచించారు, హాస్టల్లో రాత్రి వేళల్లో విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చూడాలని ,పాములు, విష పురుగులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వంటశాలలో సిబ్బంది పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత వార్డెన్లు చూసుకోవాలన్నారు. స్థానాల గదులు, డైనింగ్ హాల్, స్టడీరూమ్స్, మరుగుదొడ్లు, పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు, మండలాల ప్రత్యేక అధికారులు వసతి గృహాల తనిఖీ ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, రౌండ్ వాటర్ డిడి వేముల సురేష్, డిహెచ్ఓ మరియన్న, డి ఏ ఓ విజయనిర్మల, డిటిడబ్ల్యుఓ సైదా, మండలాల ప్రత్యేక అధికారులందరూ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-11-2024



# ఈపీ ఆపరేటర్‌లకు న్యాయం జరిగేది ఎప్పుడు

### సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి ఉత్పత్తికి ప్రధాన పాత్ర పోషించే ఈపి ఆపరేటర్లకు న్యాయం జరిగేది ఎప్పుడని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు శుక్రవారం ప్రకటనలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి స్థాపించిన నాటి నుండి బొగ్గు ఉత్పత్తిలో ప్రత్యక్ష పాత్రలో ఉన్నటువంటి ఆనాటి కోల్ పిల్లర్లు కాలక్రమమైన నేటి ఆపరేటర్ లుగా మారి, సింగరేణిని కాపాడుకోవడంలో ముందుంటున్నారని తెలిపారు. అటువంటి కార్మికులను యాజమాన్యం సమయానికి గ్రేడ్ ఇవ్వక, కార్మిక కుటుంబాలను ఆర్థికంగా నష్టం చేకూర్చితూ, వారి కడుపు కొట్టే విధానం సరికాదని తెలిపారు. ఆపరేటర్ గా ట్రైనింగ్ లో ఉన్నప్పటి నుండే బేసిక్ మిషనరీ ఏ గ్రేడ్ నడుపుతున్న ఈపీ ఆపరేటర్ లను చిన్న చూపు చూడడం వారి మనోభావాలను దెబ్బతీయడమే అవుతుందన్నారు. ఒకప్పుడు ఆపరేటర్లు అంటే గౌరవప్రదమైన ఉద్యోగంగా భావించ కార్మికులందరూ ప్రస్తుతం యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుతో ఆపరేటర్లకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీ ఆపరేటర్లు ప్రస్తుత గ్రేడ్ల కోసం అందరిని అడుక్కునే బిచ్చగాడివలె చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గత అనేక సంవత్సరాలుగా ఏ గ్రేడ్ మిషన్ నడుపుతున్నందున ఏ గ్రేట్ యాక్టింగ్ కట్టిస్తున్నారని, మరి ఏ గ్రేడ్ యాక్టింగ్ కట్టిస్తూ, ఎంతకాలమని పదోన్నతి ఇవ్వకుండా జాబ్ ఏం చేయడం కార్మికులు ఎలా చూడాలని ప్రశ్నించారు. కార్మికులకు సమయానికి రావలసిన గ్రేడ్లను ఇవ్వకుండా ఆర్థిక నష్టం చేకూర్చితే ఊరుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. సమయానికి ఇవ్వాల్సిన పదోన్నతులు ఇవ్వకుండా తాత్సారం చేసినట్లయితే రాబోయే రోజుల్లో సింగరేణి ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన గ్రేడ్ లను బ్యాక్ డేట్ తో ఇచ్చి, ఏరియస్ కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమే గుర్తింపు, ప్రాథమిక సంఘాలు యాజమాన్యం తో మాట్లాడి ఇప్పించకుండా, ఉచిత మాస్టర్లతో కాలం గడుపుతూ, కాలయాపన చేస్తూ, కార్మిక సమస్యలు పట్టించుకోకుండా, దున్నపోతు మీద వర్షం పడ్డట్లుగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా యాజమాన్యం, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు మేలుకొని, న్యాయంగా కార్మిక రావాల్సిన పదోన్నతులు ఇప్పించాలని, లేనిచో కార్మిక సంఘాల ఉనికి ఉందా, లేదా అగమ్యగోచరంగా మారే పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థినీలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

రంగారెడ్డి జిల్లాలో నవంబర్ 23, 24న జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లాలోని లక్షెట్టిపేట్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకల బాలికల పాఠశాల, కళాశాల చెందిన విద్యార్థినీలు ఎంపికైనట్లు గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి తెలిపారు. శుక్రవారం విద్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రంగారెడ్డిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో అండర్-19 బాలికల విభాగం నుండి గురుకుల విద్యాలయానికి చెందిన విద్యార్థినిలు ఏ నందిని, కే శ్రీవల్లి, ఏం స్పందన లు ఎంపికైయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీలత, పిఈటి లు రమాదేవి, మమత, విద్యాలయం ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.


## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన రైతులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన సన్నాలకు బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి రైతుల ఖాతాల్లో గత నాలుగు రోజుల నుంచి ఆసొమ్ము జమ అవుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో 25మందిరైతుల ఖాతాల్లో గురువారం బోనస్ డబ్బులు క్వింటాలుకు రూ.500చొప్పున జమయ్యాయి.దీంతో శుక్రవారం పోచారం గ్రామ కాంగ్రెస్ శ్రేణులు, రైతులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి బాణాసంచ కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు.ఈసందర్భంగా దూపల్లి సొసైటీ డైరెక్టర్ నీరడి రవికుమార్, జక్కు చిట్టిబాబు, గోవింద్ రెడ్డి కట్ట లక్ష్మన్, కోలా విజయ్ చందర్,బజానోళ్ల గంగారాం, సుంకరి సుదర్శన్, జక్కు రాజకుమార్,దండెం సాయిలు,కట్ట చిన్న లాస్మయ్య,బెజ్జంకి కొమురయ్య , వాయు కుమార్,కట్ట సుదర్శన్,తాడేం అనిల్, తదితరులు ఉన్నారు.

## కుర్నాపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత డయాబెటిక్, కంటి పరీక్షలు నిర్వహించారు. కుర్నాపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఈశిభిరాన్ని సద్వినియోగం చేసుకొన్నారు. ఇందులో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించగా 10 మందికి శస్త్ర చికిత్సలు అవసరమున్నట్లు,వారికి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. అలాగే డయాబేటీక్ పరీక్షలు నిర్వహించగా కొందరికి పాజిటివ్ వచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ,గంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

## భగీరథ పైప్ లైన్ లీకేజిని తొలగించాలని ఎంపీవోకు వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని 10వ వార్డులో నీటి ట్యాంక్ వద్ద భగీరథ పైప్ లైన్ లేకేజి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం గ్రామ మాజీ వార్డు సభ్యుడు పురంశేఖర్ ఎంపీవోకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా పురంశేఖర్ మాట్లాడుతూ...గత 5నెలలుగా 10వ వార్డులో నీటి ట్యాంకు వద్ద భగీరథ నీటి సప్లై పైప్ లైన్ లీకేజి ఏర్పడిందని, దీనిపై పలుమార్లు భగీరథ అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. భగీరథ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భగీరథ నీరు వృధాగా పోతుందని తమ కాలనీలో 5నెలలుగా మంచి నీటి కొరత ఏర్పడుతుందని అన్నారు.భగీరథ అధికారుల నిర్లక్ష వైఖరి వల్లనే సమస్య పరిష్కారం కావడం లేదని,దీంతో ఎంపీవోకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై చోద్యం చూస్తున్న అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

బెల్లంపల్లిలో యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జాలపై విషయమై కోర్టుల నుండి అధికారులకు నోటీసులు అందినా కౌంటర్ దాఖలు చేయకుండా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్‌లు ఆరోపించారు. శుక్రవారం కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో జిల్లాలోని బెల్లంపల్లి మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని,పాలిటెక్నిక్ కళాశాల ముందు గల దాదాపు 20 లక్షల రూపాయలు విలువ చేసే భూమి,అలాగే 2వ వార్డ్ ఇందిరమ్మ కాలనిలోని అంగన్వాడీ సెంటర్ కు సంబందించిన భూమిని కొంతమంది అధికారుల,ప్రజాప్రతినిధుల అండదండలతో అడ్డు, అదుపు లేకుండా కబ్జా చేస్తున్నారని, నకిలీ పేపర్లు సృష్టించి, కోర్టులను సైతం బురిడీ కొట్టిస్తూ, స్టే ఆర్డర్ తీసుకువస్తున్నారన్నారు. అధికారులకు పలుసార్లు విన్నవించిన కేవలం వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప ఫలితం లేకుండా పోతుందని, అధికారులను ప్రశ్నిస్తే అవి కోర్టులో ఉన్నాయని ఏమి చేయలేమని చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమని తెలిసిన ఏమి చేయలేక పోవడమే కాక కబ్జా దారులు అధికారులకు పంపిన కోర్టు ఆర్డర్ లకు బదులు వీరు తిరిగి కౌంటర్ దాఖలు చేయకుండా, చోద్యం చూస్తూ ఉండటం వల్ల కబ్జాదారులు ఇదే అదునుగా భావించి, నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారన్నారు.



బెల్లంపల్లిలో ప్రభుత్వ భూముల కజ్జాలపై అధికారులు శ్వేత పత్రం విడుదల చేసి, ప్రభుత్వ భూములను కాపాడి, నిజమైన నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్,సతీష్ లు పాల్గొన్నారు.

## సర్వే వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ఎన్యుమరేషన్ బ్లాక్లను కేటాయించి, ఎన్యుమరేటర్లతో ఆయా బ్లాక్లలోని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడం జరిగిందని, ఈ సమాచారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో పూర్తి స్థాయిలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో



ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్లు తమకు కేటాయించిన మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వ పోర్టల్లో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. నిర్ధేశిత గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసే విధంగా వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో 562 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కొక్కరికి 300 కుటుంబాల సమాచారం అందించడం జరుగుతుందని, ఒక రోజులో కనీసం 30 కుటుంబాలకు తగ్గకుండా సమాచారం పోర్టల్లో నమోదు చేయాలన్నారు. డిసెంబర్ 1 లోపు వివరాలు నమోదు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, వీలైతే బదిలీల పద్ధతిలో ప్రక్రియ కొనసాగించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని తెలిపారు. ఆపరేటర్లు డాటా ఎంట్రీలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే పై అధికారులను సంప్రదించి, వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ తో వివరాలు నమోదు తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో ఇటీవల వివాహం చేసుకున్న నూతన వధూవరులైన నవీన్ కుమార్ ఆచార్యులు, లక్ష్మీప్రసన్న లను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆశీర్వదించారు. పట్టణంలోని ప్రముఖ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ పూజారి అనంత చార్యులు తమ్ముడు రమణ కుమారుని వివాహం బుధవారం సామిత్ర గార్డెన్లో అంగరంగ వైభవంగా నిర్వహించగా, శుక్రవారం అనంత చార్యుల నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అనంత చార్యుల కుటుంబం నరసింహ చార్యులు,అజయ్ చార్యులు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, పిసిసి సభ్యులు నూకల రమేష్,నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిల వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్,టిపిసిసి కమ్యూనికేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీకాంత్,పట్టణ యువజన కాంగ్రెస్ ఎండి నయీమ్,శ్యాం కుమార్, శ్రీనివాస్, రాజు, శంకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సింగరేణి పరిరక్షణకై కొనసాగుతున్న సంతకాల సేకరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




రాష్ట్ర వ్యాప్తంగా బొగ్గు బ్లాక్ ల వేలంపాటను రద్దు చేసి, సింగరేణికే కేటాయించాలని, సింగరేణి పరిరక్షణకై సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం జిల్లాలోని ఎస్ఆర్పి ఓసిపి, సిసి నస్పూర్ ఆటో అడ్డ దగ్గర భవన నిర్మాణ కార్మికులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్ మాట్లాడుతూ, సింగరేణి ప్రైవేట్ పరం అయితే సింగరేణి మీద ఆధారపడి అనేక వృత్తులు, చిన్న చిన్న వ్యాపారాలు, చేతివృత్తుల వారు ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పరం కావడం వల్ల చిరు వ్యాపారులు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్యుత్ ఉండదని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు లేకుండా పోతుందని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ ల వేలంపాటను వెనక్కి తీసుకొని, సింగరేణికే బొగ్గు బ్లాకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిపిఎం పిలుపునిస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్, నాయకులు మిడివెల్లి రాజ్ కుమార్, మోహన్, మహేష్, పాయిరాల రాములు లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-11-2024


## బోర్లం గ్రామ మాలమహానాడు గ్రామ కమిటీ ఎన్నిక..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామం మాల మహానాడు గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు నూతన అధ్యక్షులు గా బేగరి డాక్టర్ సాయిలు, ఉపాధ్యక్షులు గా గుజ్జరీ గంగారాం, ప్రధాన కార్యదర్శి మన్నె గంగారాం (మద్దెల చేరు ),కోశాధికారి గా పోతురాజు సాయిలు, సలహాదారు జగ్గా ఆనంద్, కుమార్ కార్యవర్గ సభ్యులు గా గుజ్జరీ రంజిత్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రే నర్సింలు, బాన్స్ వాడ అంబేద్కర్ సంగం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, బోర్లం గ్రామ దళిత సంగం నాయకులుబేగరి కొత్తపల్లి సాయిలు ,కమ్మరి నర్సింలు, మన్నె రమేష్ ,మన్నె నాగభూషణం, బేగరి వెంకట్ రత్నం, కమ్మరి అంజయ్య ,బేగరి బాలయ్య, లింగం, సెంట్రింగ్ సాయిలు, చెక్కరి సాయిలు, దొంతుల గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనకు లక్షలాదిగా తరలి రావాలె

### చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త మహేశ్వరం కృష్ణయ్య మాల

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు నియోజవర్గం (రిపోర్టర్ గజం శ్రవణ్)



యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రం లో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిభ్ అధ్యక్షతన.. హాలో మాల చలో హైదరాబాద్ సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త మహేశ్వరం కృష్ణయ్య చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం కృష్టయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జనకు మాలలు లక్షలాదిగా తరలిరావాలని, మాలల ంతా ఐక్యతగా, సంఘటితమై కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. మాలలమైన మేం నాటి నుండి నేటి వరకు మాదిగ సోదరులతో సోదర భావంతో, స్నేహపూర్వకంగా ఉంటుంటే, దీనినే అలుసుగా తీసుకొని మాదిగ సోదరులు మాలలపై ఇష్టరీతిలో మాట్లాడుతూ మాలసామాజిక వర్గాన్ని అవమానపరిచే పద్ధతిలో అగౌర పరుస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఇప్పటికైనా మాదిగలు మా మాల జాతిపై, మా మాల సామాజిక వర్గంపై అవాకులు, చేవాకులు పేలితే ఖబర్దార్ అని అన్నారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని మేం డిమాండ్ తో ముందుకు పోరాడుతుంటే, ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగల పోరాటం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన ప్రకటన ఏదైతే ఉందో దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేసే దిశగా నిర్ణయాలు తీసుకోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. రానున్న రోజుల్లో మాలలకు అన్యాయం చేసే ఏ రాజకీయ పార్టీ అయినా సరే వారిని మాలలు ఆదరించేది లేదని వారి నాయకత్వంలో మాలలు ఇక పని చేయరనే విషయాన్ని తెలి యజేశారు. డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే సింహ గర్జనకు స్వచ్ఛందంగా మాల ఉద్యోగస్తులు,మాల కులస్తులం దరూ లక్షలాదిగా తరలివచ్చి ప్రభుత్వాలకు మన జనాభా శాతాన్ని చూపించే సందర్భం ఇదేనని తెలిపారు. రాష్ట్రంలో మన మాల సామాజిక వర్గం అసలు లేరనే ఒక అబద్ధపు ప్రచారాన్ని ఒక సామాజిక వర్గం పనికొట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నది అలాంటి వాటికి చెంపపెట్టుగా మన సింహగర్జ బహిరంగ సభ విజయవంతని ప్రతి ఒక్కరూ సహకరించి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బల్లెం రామస్వామి, గుండమల్ల మల్లేష్ ,మహేశ్వరం స్వామి, గుండమల్ల బాలకృష్ణ, గుండమల్ల రమేష్,మంధుగుల శ్రీనివాస్, ఈసం శ్రీనివాస్ ,కట్ట నర్సింగ్ రావు,గుండమల్ల బలరాం సరిపెల్లి సత్యనారాయణ,గుండమల్ల లింగస్వామి,కట్ట బౌరేష్, ఏం గాలయ్య,చల్ల శ్రీనివాస్ జి.కిరణ్, ఎస్, శ్రీకాంత్, కిరణ్,జి.హరీష్,జి.నాగరాజు,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు

### మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు అయినట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణలో మంజూరైన నాలుగు ఆసుపత్రులలో ఒకటి జిల్లాలో ఏర్పాటుకు పచ్చ జెండా ఊపడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. ముల్కల నుంచి బసంత్ నగర్ అనుసంధానంగా గోదావరి నది పై వంతెన నిర్మాణం ప్రక్రియ ఆరంభమైందన్నారు. వంతెన నిర్మాణం జరిగితే జిల్లా ప్రజలకు దూరభారం తగ్గుతుందని తెలిపారు. డిసెంబర్ లో వేంపల్లి పరిశ్రమల నిలయంగా మారుస్తున్న తరుణంలో బసంత్ నగర్ లో ఎయిర్ పోర్ట్ మంజూరు కావడం పరిశ్రమల ఏర్పాటుకు దోహదం చేస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే ఓవర్ వంతెన నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ట్రామా ఆసుపత్రి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంకు, క్యాన్సర్, ఆయుష్ ఆసుపత్రులు ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 81 కోట్లుతో కోర్టు భవనాలు మంజూరు అయినట్లు తెలిపారు. అదేవిధంగా కాగజ్ నగర్ కు వెళ్లాల్సిన ఈఎస్ఐ ఆసుపత్రి మంచిర్యాల కు మంజూరు అయిందని, కలెక్టర్ కార్యాలయం పక్కన స్థలం కేటాయించినట్లు వివరించారు. రాళ్ళవాగు పై వంతెన నిర్మాణం, వంద ఫీట్ల రోడ్ కు ఉన్న ఆటంకాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో 12 ఎకరాల్లో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభమవుతుందని తెలిపారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ లో సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేల కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ రూరల్ ,బీర్కూర్ మండలాల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలబ్ధిదారులకు బిల్లులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి .మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలుబాన్సువాడ గ్రామీణ మండలంతాడకోల్గ్రామపంచాయతీ రాజారాం దుబ్బకు చెందిన 16 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలబ్ధిదారులకు రూ 14,51,000/- బిర్కూర్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన 18 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు రూ. 8,69,570 మొత్తం 34 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు రూ23,20,570/- చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ రూరల్, బీర్కూరు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## దళిత బందు సమస్యపై మాజీ మంత్రి హరీష్ రావుకి వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

వంకాయలపాటి లచ్చయ్య, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సిలువేరు సైదులు ఆదేశానుసారం దళిత బందు సమస్యపై మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కి వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో వంకాయల పాటి లచ్చయ్య , వంకాయలపాటి సత్యనారాయణ , దళితుబందు కమిటీ సభ్యులు పాము రాము, కొల్లి బాబు, మొండితోక వీర నాగయ్య, ముప్పిడి వెంకన్న ,చెట్టు పోగు నారాయణ రావు ,గురిజాల ఎల్లమంద ,దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ కుటుంబ సభ్యులకు పరామర్శ.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు, పువ్వాడ, గంగుల తదితర ప్రముఖులతో కలిసి ప్రొద్దుటూరులో ప్రభాకర్ కుటుంబ సభ్యులకు పరామర్శ.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తాతా మధు,బొమ్మెర రామ్మూర్తి తదితర ప్రముఖులు ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరులో ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్, అక్రమ కేస్ లో అరెస్ట్ అయిన మండల అధ్యక్షులు పెంటాయల పుల్లయ్య ల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దివంగత రైతు ప్రభాకర్ నివాసానికి శుక్రవారం మధ్యాహ్నం వెళ్లి తల్లిదండ్రులు పెద్ద వీరభద్రయ్య,ఇంద్రమ్మ,భార్య అనురాధ, కుమారుడు వేదవ్యాస్, శ్రీజలను పరామర్శించి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కొండబాల కోటేశ్వరరావు, బొమ్మెర రామ్మూర్తి బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, రాకేష్ రెడ్డి,బచ్చు విజయ్ కుమార్,పగడాల నాగరాజు, గోసుల శ్రీనివాస్ యాదవ్, జిల్లా, మండల నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఐఎన్టియుసి నుండి ఏఐటియుసి లోకి చేరిక




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం ఐఎన్టీయూసీకి చెందిన యూనియన్ నాయకులు సివి రమణ, దుస్స శ్రీనివాస్ లు ఐఎన్టియుసి యూనియన్ కి రాజీనామా చేసి, ఏఐటియుసి యూనియన్ లో చేరారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ అధ్యక్షతన పిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిఎం కార్యాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, నవంబర్ 28న కొత్తగూడెం లో గుర్తింపు కార్మిక సంఘంతో నిర్వహించు స్ట్రక్చర్ సమావేశాలలో కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి, పరిష్కరిస్తామని తెలిపారు. యూనియన్ లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీతారామయ్య, రాజ్ కుమార్ ల సమక్షంలో యూనియన్ లో చేరిన కార్మిక నేతలను, వారు యూనియన్ కండువాలు కప్పి, యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. యూనియన్ జిఎం కార్యాలయ నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. జిఎం కార్యాలయం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శిగా చింతల సృజన గీతిక, సహాయ కార్యదర్శిగా బొమ్మ శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు ఇప్పకాయల లింగయ్య, పెద్దపల్లి బానయ్య, సత్యనారాయణ, రాజేష్ యాదవ్, మర్రి కుమార్, ఎగ్గేటి రాజేశ్వరరావు, ఆంథోని దినేష్ లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

### కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్నగూడూర్ మండలం కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జె.రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు సహకారంతో సీఎం రిలీఫ్ ఫౌండ్ ని లబ్ధిదారులైన నితిన్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కి చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తెం రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుధగాని నాగేష్ గౌడ్ చేతుల మీదిగా శుక్రవారం రోజున అందజేశారు, ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫౌండ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వడ్లకొండ అథామ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పాషా, జనసమితి మండల అధ్యక్షులు గాడిపల్లి అనిల్, మండల ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు గంగరబోయిన శ్రీను,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగాదారీ ఉప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోగిలి ఎల్లయ్య, గంగరబోయిన వెంకన్న,గంగాధరి రమేష్, జక్కి చంద్రయ్య,చిత్తరి శ్రీను,కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని అశోక్ రెడ్డి కుమారుడు , కొల్లూరు బాపురెడ్డి వాళ్లబంధువులఅమ్మాయివివాహ రిసెప్షన్ భారత్ గార్డెన్బాన్సువాడ వద్దకాంగ్రెస్పార్టీసీనియర్నాయకులు అలీ భాయ్ వారి అన్నకుమార్తె వివాహంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి . ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు,కార్యకర్తలు, ఉన్నారు.

## ఘనంగా బోనాలు నిర్వహించిన రైతులు...


టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని రైతుల ఆధ్వర్యం లో కార్తీక మాసన్ని పురస్కరించుకొని శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారులోని పసుపు వాగు వద్ద నుండి బోనాలతో మహిళలు, రైతులు బెల్లాల్ చెరువు కట్ట పై గల పాప నాగమ్మ ఆలయానికి చేరుకొని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక కల నృత్యాల మధ్య అమ్మ వారికి బోనం సమర్పించేందుకు భక్తులు తరలి వచ్చారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజక వర్గంలో పలువురు ఆత్మీయుల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులుపోచారంశ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ ,పోచారం శంభు రెడ్డి,మాజీ నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్రెడ్డి .బాన్సువాడ పట్టణ కేంద్రంలోని రెడ్డిసంఘంలో కొల్లూర్ వాస్తవ్యులు దుర్గా రెడ్డి మేన కోడలు, పరిగే శ్రీనివాస్ రెడ్డి కుమార్తె సుచిత్ర, బాన్సువాడ రెడ్డి సంఘం అధ్యక్షు లు మాసాని అశోక్ రెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డి లవివాహ విందుకి హాజరై నూతన వధూవరులు సుచిత్ర - ప్రశాంత్ రెడ్డి లను ఆశీర్వదించి శుభాకాంక్షలుతెలిపారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో బాన్సువాడ పట్టణ వాస్తవ్యులు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు అలీబిన్ అబ్దుల్లా సోదరుడు అజీజ్ బిన్ అబ్దుల్లా కుమార్తె వివహానికిహాజరైనూతనవధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంటబాన్సువాడ పట్టణ ప్రజాప్రతి నిధులు,నాయకులు, తదితరులు, ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-11-2024


# ర్యాగింగ్ చేస్తే కఠినమైన శిక్షలు క్రిమినల్ కేసులు తప్పవు..

## బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు..

## ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసిన డిగ్రీ కళాశాల విద్యార్థులు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ర్యాగింగ్‌తో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ భాగ్యారధి డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ, "ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం. ర్యాగింగ్‌లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. అదేవిధంగా, ర్యాగింగ్ తాలూకు నైతిక చట్టపరమైన ప్రభావాలపై విద్యార్థులకు వివరించి, మంచి విలువలను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని, ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ డి ఐ కనకయ్య , ఎస్ ఐ నాయుడు,ఎస్ ఐ హరీష్, ఎస్ఐ సత్యనారాయణ,డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్ రమేష్ బాబు, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు, డైరెక్టర్ గోవిందా రెడ్డి, డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# జెఎన్‌టియూ హెచ్ యూనివర్సిటీలో స్విమ్మింగ్ మెన్ అండ్ ఉమెన్, టేబుల్ టెన్నిస్ మెన్ జట్ల ఎంపిక

## ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీ లోని ఇండోర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్లో మెన్ అండ్ ఉమెన్ ఆల్ ఇండియా సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరిగింది. పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టును కూడా ఎంపిక చేయడం జరిగింది. ఈ ప్రక్రియలో సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జేఎన్టిహెచ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైన స్విమ్మింగ్ క్రీడాకారులు డిసెంబర్ 21 నుండి 23 వరకు ఎస్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చెన్నై లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్లో పాల్గొన్నట్లు సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ దిలీప్ తెలిపారు. అలాగే టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తమిళనాడులో డిసెంబర్ 10వ తేదీ నుండి 14వ తేదీ జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ లో జట్టు పాల్గొననుంది.

# షాహీద్ భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

## సినియర్ జర్నలిస్ట్, కవి మోహన్ బైరాగి...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అంకితభావం, ధైర్యంతో భారత యువతకు మార్గదర్శకుడిగా నిలిచి, భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన షాహీద్ భగత్ సింగ్ విప్లవకర జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకం అని సినియర్ జర్నలిస్ట్, కవి మోహన్ బైరాగి అన్నారు.నవంబర్ 26, 27తేదీలలో హైదరాబాద్ లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న భగత్ సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ పర్యటన కు సంబంధించిన గోడ పత్రికను పీపుల్స్ న్యూస్ ప్రధాన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం తన జీవితాన్ని అర్పించాడాని,చిన్న వయసులోనే ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆసక్తి కనబరిచి విప్లవ మార్గం ఎంచుకొని, బ్రిటిష్ పాలనను ఎదిరించిన భగత్ సింగ్ తన ఆలోచనలతో భారత యువతకు ఆదర్శంగా నిలిచాడని" మోహన్ బైరాగి తెలిపారు. ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ హైద్రాబాద్ పర్యటన ను విజయవంతం చేయాలని విద్యార్థులకు, యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టులు శేషారెడ్డి,శ్రవణ్, బాలరాజ్, సాయి, లింగారెడ్డి పాల్గొన్నారు.

# బాన్సువాడలో మాలల సింహ గర్జన కరపత్రాలు ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం మాల సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు.అనంతరం హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహ గర్జన కార్యక్రమంకరపత్రాలనుఆవిష్కరించారు.ఈ సందర్భంగా దళిత సంఘంరాష్ట్రనాయకులునాయకులు అయ్యాల సంతోష్ సింహ గర్జనకు భారీగా తరలిరావాలని, ఎస్సీ వర్గీకరణ కోసం,రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు పై పోరాటం చేయాలనీ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఇచ్చిన పిలువు కోసం దళిత సంఘాలు ఏకతాటి పైకి వచ్చి,హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహ గర్జన డిసెంబర్ 01 తేదీన మాలలు సింహ గర్జనకు భారీగా తరలి రావాలనిపిలుపునిచ్చారు . ఈకార్యక్రమంలోమాలమహానాడు డివిజన్ అధ్యక్షులు మల్లూరు సాయిలు, గౌడి నర్సింలు,చిన్న సంగయ్య,బాలసాయిలు,కృష్ణ,వినోద్, గైని సంపత్, బేగరి దత్తు, కొక్కెరి సాయిలు,ప్రదీప్, దత్తు, జగన్మోహన్,సాయిలు, తోపాటు తదితర మాల సంఘం ముఖ్య ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## కొలిశెట్టి యాదగిరిరావు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




నవంబర్ 29 30 డిసెంబర్ ఒకటి తేదీలలో సూర్యాపేట జిల్లా సిపిఎం పార్టీ తృతీయ మూడో మహాసభలను జయప్రదం చేయాలి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు విజ్ఞప్తి చేశారు.గురువారం తుంగతుర్తి మండలంలోని అన్నారం గ్రామంలో ఇంటింటా సిపిఎం ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం ఈ జిల్లా లో ఉన్న మౌలికమైన ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరియు అపరి శ్రుతంగా ఉన్న విద్య వైద్యం ఉపాధి భూమి చేతివృత్తులు రైతు కార్మిక మహిళా సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలను చేపట్టింది.ఎస్సారెస్పీ కాలువ ఛానల్ కెనాల్స్ పేరు మరియు లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యల పరిష్కారానికి అసంఘటిత రంగ కార్మికులు సమస్యల పరిష్కారానికి ఉపాధి హామీ పథకం అమలుకు మరియు మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాలైన సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నిరంతరం పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందన్నారు. అందుకే ఈ దేశ భద్రత కోసం సమైక్యత కోసం సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్కు అధికారమిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలను సూర్యాపేట పట్టణంలో నవంబర్ 29న భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని 30 డిసెంబర్ 1 తేదీలలో ప్రతినిధుల సభ ఉంటుందని ఈ సభలో భవిష్యత్తు ఉద్యమాలను రూపకల్పన చేసుకుని జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకొని ఉంటుందని ఈ సభ జయప్రదం కోసం తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు, శాఖ కార్యదర్శి పాల బిందెల జానయ్య, వెంకటరత్నం, బాలయ్య, యాదగిరి,సామేలు, బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# బాన్స్‌వాడ లో శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతి ఇవ్వకూడదు..

## పిడిఎస్‌యు (ఎస్).. టి. ఎస్ పి. విద్యార్థి సంఘాల డిమాండ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(స్టూడెంట్) పిడిఎస్‌యు (ఎస్), తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీఎస్పీ) సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాన్స్ వాడ పట్టణం లోశ్రీచైతన్యవిద్యాసంస్థకు అనుమతిని ఇవ్వొద్దని డీఈ ఓ రాజు సార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, టి.ఎస్.పిజిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్లు మాట్లాడుతూ స్థానిక బాన్స్ వాడ పట్టణంలోకి శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతిని నిరకరిం చాలని, ఎందుకంటే ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్యవిద్యాసంస్థలాల్లోఅనేకమంది విద్యార్థులు అక్కడి సిబ్బంది వేధింపుల వల్ల ఫీజుల వేధింపుల మూలంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే ఇక్కడ బాన్స్ వాడ లో చాలా మంది విద్యార్థులు రైతు కుటుంబాలకు చెందినవారే ఉంటారు.ఇక్కడ అందరూ వారి పంటలపైనే వారి జీవనఆధారాలుఉంటాయి.ఇప్పుడు ఈ విద్యాసంస్థ ఇక్కడికి వస్తే లక్షల్లో ఫీజులు కట్టలేక అటు తల్లితండ్రులు ఇటు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే అవుతుంది. కాబట్టి ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టకూడదని ఈసందర్భంగా డీఈవో కి విజ్ఞప్తి చేయడం జరిగింది. కాదని అనుమతి ఇస్తే మా విద్యార్థిసంఘాలఆధ్వర్యంలో ఎంతటి పెద్ద పెద్ద ఆందోళన కార్యక్రమాలకైన వెనకాడబొమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యు నాయకులు విట్టల్ పాల్గొనడం జరిగింది.

# బోర్లంలో మాలల సింహ గర్జన బహిరంగ సభ కోసం మాల కుల సంఘం సమావేశం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ మండలంలోని బోర్లం గ్రామంలో మాలలసింహగర్జనభారీ బహిరంగ సభ కోసం తరలి వెళ్లే ఏర్పాట్ల కోసం బోర్లం గ్రామంలో ఎస్సీ వర్గీకరణ తో మాలలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని డిమాండ్ చేస్తూ ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనుకకు తీసుకోవాలని జరుగుతున్న హైదరాబాదులో జరిగేమాలల సింహగర్జన బహిరంగ సభ కోసం ప్రతి మాల కుటుంబ సభ్యుడు హాజరై మాలల ఐక్యతను తెలపాలని తెలియజేయడం జరిగింది. హైదరాబాద్ లో జరిగే సింహ గర్జన బహిరంగ సభకు మాల ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు మేధావులు రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఈ సమావేశంలో అల్ ఇండియా అంబేద్కర్ సంగంబాన్స్ వాడ డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు మాట్లాడుతూ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, మాల మహానాడు నూతన అధ్యక్షులు,బేగరి డాక్టర్ సాయిలు, మన్నె రమేష్, మన్నె నాగభూషణం,బికృష్ణ మన్నె బలరాం, చిన్నమ్మాన్యోల్లా సాయిలు, బేగరి బాలయ్య, మన్నె బసవయ్య, బేగరీసెంట్రింగ్ సాయిలు, పోతురాజు లింగం, బేగరి వెంకటరత్నం, మన్నె చెక్కరి సాయిలు, పోతురాజు జయవ్వ, మన్నె చిన్న రాములు, శీను, పోతురాజు సాయిలు,గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

# మరమ్మత్తు నోచుకోని బీర్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై వాహనం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు పోలీస్ స్టేషన్ ఎస్సై బుల్లోరా వాహనం గత నాలుగు నెలల నుండి చెడిపోయి పక్కన పెట్టి ఉండడ తొ పెట్రోలింగ్ వాహనమే వినియోగించడంతో పోలీస్ స్టేషన్ పరిధి లో పెట్రోలింగ్ చేయ డానికి పోలిసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఇప్పటివరకు ఆ వాహనం మరమ్మత్తు నోచుకోకపోవ డంపై ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు . సంబంధిత అధికారులు ఇంత నిర్లక్ష్య వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వాహనాన్ని మరమ్మత్తు చేయాలని పట్టణ మండల ప్రజల కోరుతున్నారు

# ఆగ్రో రైతుల సేవా కేంద్రం డీలర్ల సమీక్ష సమావేశంలో పాల్గొన్న కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




హైదరాబాద్ హెడ్ ఆఫీస్ లో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ అధ్యక్షతన శుక్రవారం అగ్రో రైతు సేవ కేంద్ర డీలర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎం డి రాములు, జనరల్ మేనేజర్ యూనుస్, జిల్లా డీలర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండల కేంద్రంలోని అక్షయ మోటార్స్ ADMS ఎలక్ట్రిక్ బైక్స్ షోరూం ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే షోరూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి కాలంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ ఎలక్ట్రిక్ బైక్లు ఎంతో ఉపకరిస్తాయన్నారు. బ్యాటరీతో నడిచే బైక్ ను ఆయన స్వయంగా నడిపించి వాటి పనితీరుని గురించి అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



## మాజీ మంత్రి హరీష్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు,లచ్చగూడెం గ్రామాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.మొదట ప్రొద్దుటూరు గ్రామంలో హరీష్ రావు కి పూలతో ఘన స్వాగతం పలికారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వ పక్షాన అండగా ఉంటాం అని బీఆర్ఎస్ బృందం తెలిపింది.అనంతరం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా పోలీసులకు హరీష్ రావు మాస్ వార్నింగ్ ఇచ్చారు.పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల,పువ్వాడ,ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ మధు,సండ్ర,కొండబాల, బొమ్మెర రామ్మూర్తి.

TIMES OF VARTHA (23-11-2024)MAA_times of varha main (13-2).qxd 11/23/2024 6:13 AM Page 7



## మేకల మైఖేల్ కుమారుని వివాహానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు. రవితేజ విద్యల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జి సునీత మహేందర్ రెడ్డి, కూకట్పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ, రేష్మ ,ప్రవీణ్ కుమార్ ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్ అక్బర్ శ్రీధర్ చారి శేషగిరి నాయుడు శివ చౌదరి నితిన్, బండి సుధా,పొన్నం రజిత మణి సుభాష్ గౌడ్ కిట్టు సంధ్య పులి శివ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు..

## కూకట్ పల్లి పాత శివాలయంలో ప్రత్యేక పూజలు

### కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి గ్రామంలోని పాత శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులతో కలిసి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు అన్న వితరణ చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కలసిన ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి ఉపాధ్యక్షులు, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఈ సందర్భంగా, నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అందరికి చేరేవిధంగా చూస్తు, పార్టీ పటిష్ట పర్చి రానున్న ఎన్నికలలో మంచి ఫలితాలు రాబట్టలని దిశనిర్దేశం చెయ్యడం జరిగింది.

## హసన్ పర్తిలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియ సురేఖ ఆధ్వర్యంలో శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు భరోసా కల్పిస్తున్నదని నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ సురేఖ తెలిపారు. వంద రూపాయల సభ్యత్వంతో రెండు సంసంవత్సరాలకు ఐదు లక్షల బీమా, కార్యకర్త అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యకర్త, వారి పిల్లల విద్య కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి వారి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సభ్యులు, కార్యకర్తలు, నాయకులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అందరికీ స్వాగతం పలుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాసర సుధాకర్, యాదగిరి, రమేష్, సాయి, శీలం బాలకిషన్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు విస్మరిస్తే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదు

### టి.పి.టి.యఫ్ జిల్లా కార్యదర్శి విజయ్

### ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు యూనివర్సిటీ ఏర్పాటు గురించి మాట్లాడరా.....?

టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం:




విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కెసిఆర్ ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో, అదే గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి విజయ్, పి.డి.ఎస్.యు. మాజీ జిల్లా నాయకులు ధరణి కృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో స్థానిక ఎస్.అర్. అండ్ బిజీ.యన్.అర్ డిగ్రీ కాలేజీ నందు ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షతన పి.డి.ఎస్.యు. కాలేజీ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టి.పి.టి ఫ్. ఖమ్మం జిల్లా కార్యదర్శి విజయ్, పి.డి.ఎస్.యు. మాజీ జిల్లా నాయకులు ధరణి కృష్ణ, పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు ముఖ్య వక్తలుగా పాల్గోని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా జనరల్ యూనివర్సిటీ హామీని జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండి కూడా కనీస ప్రస్తావన తీసుకురాకపోవడం, యూనివర్సిటీ ఏర్పాటు పట్ల చిత్తశుద్ధితో ప్రయత్నించకపోవడం చాలా దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7.8% నిధులు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న పేద విద్యార్థులకు కనీస వసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థులు స్కూల్, కాలేజీలకు పోయే సమయానికి అనుగుణంగా, విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బస్సు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం, కనీసం విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ లు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదివే దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తెలంగాణ విద్యార్థులకు అనేక హామీలిచ్చి అమలు చేయకుండా విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం నడిచిన అడుగుజాడల్లో పయనించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ఖమ్మం జిల్లా మంత్రులు స్పందించి ఖమ్మం జిల్లా కేంద్రంగా ఉన్న ఎస్.అర్. అండ్ బిజీ.యన్.అర్. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ గా ఏర్పాటు చేయాలని, విద్యారంగం లో నెలకొన్న విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాల ద్వారానే, ప్రభుత్వ మెడలు వంచి సమస్యలు పరిష్కరించుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వినయ్, శ్రీను, పృథ్వి, సందీప్, కాలేజీ నాయకులు నరేందర్, లాల్ పాషా, కావ్య, నాజియా, సమీర్, సాదిక్, ఉదయ్, గణేష్, నరేందర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.వై.కే. మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ జనగాం సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఆరోగ్యశాఖ డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జునరావు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య కార్యాలయం నుండి డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జునరావు, సైకియాట్రిస్ట్ సిద్ధార్థ రెడ్డి, నికిత ఫిజికాలజిస్ట్ మాట్లాడుతూ.. యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి పలు సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత, విద్యార్థుల జీవితంలో ఏలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన ప్రముఖ మల్లికార్జునరావు డిఎం అండ్ హెచ్ ఓ జనగాం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్, హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెలపాలని యువత ను కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి బానొతూ దేవీలాల్, మాజీ వాలంటీర్ రాజేందర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

### బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-బొల్లారం:



పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం బొల్లారం పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిపీయం జిల్లా కార్యదర్శి రాజయ్య, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది చంద్రారెడ్డికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... పారిశ్రామిక వాడలో నివసించే పేద ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తూ మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. వైద్య శిబిరం ద్వారా పేదలకు కార్పొరేట్ సేవలు పొందవచ్చు అన్నారు. రోగులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రమణయ్య, పరుశురాం, చక్రపాణి, లక్కన్, ఉద్యనంద్, శేఖర్, తివారీ, మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది, మహిళలు, రోగులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

నూతన మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్ ను వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు కలిశారు. ఇటీవల బదిలీపై వర్ధన్నపేట పురపాలక సంఘం నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన సుదీర్ కుమార్ ను బిఆర్ఎస్ వర్ధన్నపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ తో కలిసి బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఐత ఎల్లయ్య, 3వ వార్డు అధ్యక్షులు కొండేటి సుధాకర్, నాయకులు కొండేటి రమేష్, బాల్య రమేష్, కొండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వేధింపులకు గురౌవుతున్న మహిళలు మౌనం వీడి షీటీంకు ఫిర్యాదు చేయండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

మహిళలు ఎక్కడ్కెన ల్కెంగిక వేధింపులకు గురౌవుతుంటే మౌనం పాటించకుండా ధ్కెర్యంగా షీ టీంకు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మహిళలు, విధ్యార్థులకు పిలుపునిచ్చారు. వివిధ ప్రదేశాల్లో మహిళలు ఏవిధమైన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్నారు. తక్షణమే సదరు బాధిత మహిళలు స్పందించాల్సిన తీరుపై మహిళలకు అవగాహన కల్పించేందుకుగాను తెలంగాణ మహిళ రక్షణ విభాగం నూతనంగా రూపొందించిన వాల్‌పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలు బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అలాగే మహిళలపై ల్కెంగిక దాడులకు పాల్పడిన పట్ల కూడా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తోంది. ప్రధానంగా మహిళలు, బాలికలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తంగా వుండాలని మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరెక్కడ్కెన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న, అలాగే ర్యాగింగ్ ముసుగులో విద్యార్థునులు సైతం వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు, బాలికలు మౌనంతో వుండిపోకుండా, ధ్కెర్యంగా స్థానిక షీ టీం బృందాన్ని సంప్రదించాలని, మహిళల భద్రత కోసమే షీ టీం లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలిందిగా పోలీస్ కమిషనర్ మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, వరంగల్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాత తో పాటు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యశాఖకు ఇన్‌లాండ్ స్టేట్ అవార్డు

మొదటి పేజీ తరువాయి)..

4.16 లక్షల మత్స్యకారుల జీవితాలను కాపాడటానికి రూ.139.77 లక్షల ప్రీమియం చెల్లించి ఆదర్శంగా నిలిచింది. కొత్త మత్స్య కుంటల నిర్మాణం కోసం రూ.2145.44 లక్షల వ్యయంతో 195.94 హెక్టార్లకు అనుమతులు మంజూరు చేయబడింది. మంచిర్యాల జిల్లా యెల్లంపల్లి జలాశయం వద్ద కొర్రమీను చేపల సంరక్షణ కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఐసీఏఆర్-సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్‌వాటర్ అక్వాకల్చర్ సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో ఆధునిక మత్స్య మార్కెట్ నిర్మాణం జరుగుతోంది. 'ఇందిరా మహిళ శక్తి' పథకంలో 32 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లను 60% సబ్సిడీతో మహిళా సంఘాలకు అందచేయనున్నారు. ఈ ఏడాది 4.56 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తితో రూ.7059.04 కోట్ల ఆదాయాన్ని సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యరంగం కీలక పాత్ర పోషించింది. ఈ విజయాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలో మత్స్యరంగంలో నూతన ఒరవడులను సృష్టించి అగ్రస్థానంలో నిలిచింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-11-2024


## తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా రవికిరణ్ ఏకగ్రీవం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్ ఎన్నికల్లో వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రాంతానికి చెందిన పస్తం రవికిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన ఇటీవల అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పదోన్నతి పొంది నర్సంపేట సెషన్స్ కోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు అభినందించారు. పస్తం రవికిరణ్ ఎన్నిక పట్ల జగిత్యాల సివిల్ సీనియర్ జడ్జి కంచ ప్రసాద్, పలువురు జడ్జీలు, ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహారాములు, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కోల రాము, పూర్వ మిత్ర పరపతి సంఘం అధ్యక్షుడు చంద మనోహర్, పాకాల రవి, మిమిక్రీ నంది పురస్కార్ అవార్డు గ్రహీత రాగి దామోదర్, కొంతం మోహన్, రేకులపల్లి దామోదర్, బూర సంతోష్, కేదాశి రాజేష్, కొండోజు నాగరాజు, వనం రామకృష్ణ, కె.రమేష్, మల్లికార్జున్, రాజకుమార్ లు అభినందించి, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు.

## అదానీతో అన్ని ఒప్పందాలనూ రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి)..



అందుకు అంగీకరించలేదని గుర్తు చేశారు. అదానీకి చెందిన కంపెనీలతో తమ ప్రభుత్వం ఎలాంటి ఒప్పందాలూ చేసుకోలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని విమర్శించారు. అదానీ అవినీతి పరుడంటూ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు గుప్పిస్తోంటే, అలాంటి వ్యక్తికే రేవంత్ సర్కార్ ఎర్ర తివాచీ పరిచిందని ఎద్దేవా చేశారు. అదే తమకూ, కాంగ్రెస్‌కు ఉన్న తేడా అంటూ విమర్శలు గుప్పించారు. అదానీ విషయంలో బడే భారు (మోడీ) ఆదేశించగానే, చోటే భారు (రేవంత్) ఆయనకు స్వాగతం పలికారని సెటైర్లు విసిరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అదానీ సంస్థలతో రూ.12,400 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నట్టు సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. తెలంగాణ డిస్కంలను సైతం అదానీకి అప్పగించేందుకు వీలుగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ నుంచి బిల్లుల వసూళ్ల డ్రామాకు తెరలేపారని తెలిపారు. తద్వారా వాటిని ప్రయివేటీకరించేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ వద్దంటూ ప్రజలు మొత్తుకున్నా, పట్టించుకోకుండా అదానీ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణలో అదానీ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు ఉవ్విళ్లూరుతున్నారని దెప్పిపొడిచారు.

### కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియదా?

తెలంగాణలో అదానీ, రేవంత్ బంధం గురించి కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియదా? అని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రతీ రోజూ అదానీని విమర్శించే ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మన రాష్ట్ర ప్రభుత్వంతో ఆయన చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? అని నిలదీశారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ప్రభుత్వం తీసుకున్న విరాళాన్ని రాహుల్‌కు తెలిసే తీసుకున్నారా తెలియకుండానా? అని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో అదానీని విమర్శిస్తున్న కాంగ్రెస్ నేతలు తెలంగాణలో మాత్రం ఆయన్ను సమర్థిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు అన్ని రాష్ట్రాల్లోనూ, అన్ని విషయాల్లోనూ ఒకే విధానం ఉండాలి కదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ అదానీ నుంచి ఏం ఆశించి, ఎంత ఆశించి రూ.12,400 కోట్ల ఒప్పందాలు చేసుకున్నారంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అదానీతో ఒప్పందాలు చేసుకున్న సీఎం రేవంత్‌పై పార్టీ పరంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## నేడు మహారాష్ట్ర, జారండ్ ఎన్నికల ఫలితాలు

మొదటి పేజీ తరువాయి)..

అసెంబ్లీ స్థానాలకు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. అధికార మహాయుతి(బిజెపి, శివసేన, ఎన్‌సిపి అజిత్ పవార్), విపక్ష మహా వికాస్ అగాఢీ(శివసేన ఉద్ధవ్, శరద్ పవార్ ఎన్‌సిపి, కాంగ్రెస్) కూటముల నడుమ హోరాహోరీ పోరు జరిగినట్లు ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు అంచనా వేశాయి. అయితే అధికార మహాయుతి వైపే ప్రజల మొగ్గు ఉన్నట్లు అత్యధిక సర్వేలు అభిప్రాయపడ్డాయి. మరోవైపు ఇక్కడ కాంగ్రెస్, శివసేన, ఎన్‌సిపి కూటమి కూడా ఈ సారి అధికారం తమదేనన్న ధీమాతో ఉన్నాయి. ఇక షిండే వర్గానికి చెందిన శివసేన ఎంఎల్‌ఎ సంజయ్ శీర్షత్ మళ్లీ అధికారంలోకి రాబోతున్నామని, షిండే తిరిగి ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. అయితే బిజెపికి చెందిన ప్రవీణ్ దరేకర్ మాత్రం ఈ సారి మహాయుతి అధికారంలోకి వస్తే డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ సిఎం అవుతారని పేర్కొన్నారు. ఎన్‌సిపి నేత అమోల్ మిట్కారీ మాట్లాడుతూ డిప్యూటీ సిఎం అజిత్ పవార్‌కు ఈ సారి అత్యున్నత పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫలితాలు ఎలా ఉన్నా అజిత్ వర్గానిదే కింగ్‌మేకర్ పాత్ర అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫడ్నవీస్ మాత్రం మహాయుతి కూటమి నేతల అంతా కూర్చుని ముఖ్యమంత్రి పీఠంపై ఒక నిర్ణయానికి వస్తామన్నారు. మహా వికాస్ అగాఢీ అధికారంలోకి వస్తుందని, ఈ సారి కాంగ్రెస్‌కు అత్యధిక స్థానాలు దక్కుతాయని.. తద్వారా సిఎం పీఠం మా పార్టీ నేతకే దక్కుతుందని మహారాష్ట్ర పిసిసి చీఫ్ నానా పటోల్ అన్నారు. ఇక జార□ండ్‌లో అధికార జెఎంఎ, ఇండియా కూటమి నేతృత్వంలోని పార్టీలు ఎన్నికల బరిలో దిగగా, బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ పార్టీలు గట్టి పోటీనిచ్చాయి. కొన్ని ఎగ్జిట్‌పోల్స్ ఈ సారి ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుందని చెప్పగా,జార□ండ్ ఎన్నికల్లో మొత్తం 81 స్థానాలకుగాను 1211 మంది అభ్యర్థులు బరిలో దిగారు.



## పండగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు

### సమావేశానికి హాజరైన మంత్రులు ఉత్తమ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెరవేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావడంతో ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్‌లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఈనెల 30 న మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాల్లో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, ప్రతి గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావణంలో నిర్వహించాలన్నారు. ప్రతి శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతి వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్ సైట్‌లో సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలింలు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడియాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సుల పై ఈ హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ గ్యారంటీలలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కవరేజీ పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ సంస్థల ఏర్పాటు తదితర పథకాలపై పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఈ ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకుని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, 200 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభం, 9007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయడం, ఆరు ప్రధాన పాలసీలను ముఖ్యమంత్రిచే ప్రారంభించుకోవడం తదితర కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రజా విజయోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల కార్యదర్శుల సలహాలు, సూచనలను డిప్యూటీ సిఎం స్వీకరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, శ్రీధర్, క్రిస్టినా జోంగ్తు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, హైదరాబాద్, సైబరాబాద్ నగర పోలీస్ కమీషనర్లు సీ.వీ ఆనంద్, మొహంతి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, ఫైర్ సర్వీసుల డీజీ నాగి రెడ్డి, సిఎంఓ అధికారులు షా నవాజ్ కాసీం, మాణిక్ రాజ్, శ్రీనివాసులు, శ్రీరామ్ కర్రి వివిధ శాఖల కార్యదర్శులు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తొలి రోజు ఆటలో 17 వికెట్ల పతనం

### నిప్పులు చెరిగిన బుమ్రా, సిరాజ్.. హడలెత్తించిన హాజిల్‌వుడ్, స్టార్క్

### భారత్ తొలి ఇన్నింగ్స్ 150/10.. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 67/7

### తొలి టెస్టు తొలి రోజు



**పెర్త్ :** భారత్, ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో పేసర్లు పండుగ చేసుకున్నారు. ఇరు జట్ల నుంచి సీమర్లు సూపర్ ప్రదర్శన చేశారు. దీంతో పెర్త్ పిచ్‌పై బ్యాటర్లు తడబాటుకు గురవగా.. సీమర్లు వికెట్ల జాతర సాగించారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా (4/17) నాలుగు వికెట్ల విజృంభణకు మహ్మద్ సిరాజ్ (2/17), హర్షిత్ రానా (1/33) రాణించటంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో కష్టాల్లో కూరుకుంది. ఆఖరు సెషన్లో బ్యాటింగ్‌కు వచ్చిన కంగారూలు 27 ఓవర్లలో 67 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌కు మరో 83 పరుగుల వెనుకంజలో నిలిచింది. అంతకుముందు, నితీశ్ కుమార్ రెడ్డి (41, 59 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), రిషబ్ పంత్ (37, 78 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) విలువైన ఇన్నింగ్స్‌లతో మెరువగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులు చేసింది. ఆసీస్ పేసర్లు హాజిల్‌వుడ్ (4/29) నాలుగు వికెట్లు పడగొట్టాడు. బుమ్రా మెరుపులతో పుంజుకున్న టీమ్ ఇండియా.. తొలి రోజు ఆటలో ఆసీస్‌పై పైచేయి సాధించింది.

### టాప్ ఆర్డర్ విఫలం

టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆసీస్ పేసర్లు చుక్కలు చూపించారు. ఉదయం సెషన్లో స్టార్క్, హాజిల్‌వుడ్, కమిన్స్ అరవీర భయంకర బంతులు సంధించారు. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్ (0), దేవదత్ పడిక్కల్ (0) సున్నా పరుగులకే అవుటయ్యారు. విరాట్ కోహ్లి (5) మరోసారి స్లిప్స్‌లో దొరికిపోయాడు. మరో ఎండ్‌లో నిలకడగా ఆడుతున్న కెఎల్ రాహుల్ (26, 74 బంతుల్లో 3 ఫోర్లు) థర్డ్ అంపైర్ తప్పిదంతో పెవిలియన్‌కు చేరాడు. ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. ఆసీస్ డీఆర్‌ఎస్‌కు వెళ్లింది. బంతికి, బ్యాట్‌కు స్పష్టమైన దూరం కనిపించినా థర్డ్ అంపైర్ అవుట్‌గా ప్రకటించాడు. ఈ నిర?యంపై వ్యాఖ్యాతలు, భారత మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. దీంతో తొలి సెషన్లో 25 ఓవర్లలోనే భారత్ 4 వికెట్లు చేజార్చుకుంది. 51 పరుగులు చేసింది.

### పంత్, నితీశ్ మెరువగా..

లంచ్ విరామం తర్వాత వికెట్ల పతనానికి తెర పడలేదు కానీ, స్కోరు బోర్డు వేగం పుంజుకుంది. రిషబ్ పంత్ (37) తనదైన శైలిలో పరుగులు పిండుకున్నాడు. స్టార్క్ ఓవర్లో విలక్షణ విన్యాసంతో అదుతేం సిక్సర్ బాదాడు. ధ్రువ్ జురెల్ (11) అంచనాలను అందుకోలేదు. వాషింగ్టన్ సుందర్ (4) సైతం నిరాశపరిచాడు. ఈ సమయంలో తెలుగు తేజం, అరంగేట్ర ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (41) తోడుగా పంత్ ఇన్నింగ్స్‌కు ముందుకు నడిపించాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్స్ కొట్టిన నితీశ్ భారత ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పంత్ వికెట్ కోల్పోయిన కొద్దిసేపటికే భారత తొలి ఇన్నింగ్స్ కథ ముగిసింది. 49.4 ఓవర్లలో 150 పరుగులకు భారత్ ఆలౌటైంది. రెండో సెషన్లో 24.5 ఓవర్లలో 99 పరుగులు చేసిన భారత్.. ఆరు వికెట్లు కోల్పోయింది.

## మార్చి 14 నుంచి ఐపీఎల్ 18

### మే 25న ఐపీఎల్ టైటిల్ పోరు

### రానున్న మూడు సీజన్ల విండో వెల్లడి




ముంబయి : గతంలో ఎన్నడూ లేని విధంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) రానున్న మూడు సీజన్ల ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) షెడ్యూల్ విండోను వెల్లడించింది. పది ఫ్రాంచైజీలకు రాసిన లేఖలో బీసీసీఐ టోర్నమెంట్ తేదీలను తెలిపింది. మార్చి 14న ఐపీఎల్ 2025 ఆరంభం కానుండగా.. మే 25న ఫైనల్ జరుగుతుంది. 2026 ఐపీఎల్ మార్చి 15న మొదలై.. మే 31న ముగియనుంది. 2027 ఐపీఎల్ మార్చి 24న ప్రారంభమై.. మే 30న ఫైనల్‌తో ముగుస్తుంది. 2026, 2027 సీజన్ల మ్యచుల సంఖ్యపై స్పష్టత లేకపోయినా.. వచ్చే సీజన్లో సైతం 74 మ్యాచులే ఉండనున్నాయి. ఇక వచ్చే మూడు ఐపీఎల్ సీజన్లకు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, అఫ్గనిస్థాన్, జింబాబ్వే, శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాల క్రికెట్ బోర్డుల తమ ఆటగాళ్లకు ఎన్‌ఓసీలు అందించినట్టు బోర్డు వెల్లడించింది.

## వేలంలోకి జోఫ్రా ఆర్చర్!

### జాబితాలో చేర్చిన ఐపీఎల్ నిర్వాహకులు




**ముంబయి :** గాయాలు, పని ఒత్తిడి అంటూ తరచుగా ఐపీఎల్ సీజన్ మధ్యలోనే స్వదేశానికి వెళ్లిపోతున్నారనే కారణాలతో కొందరు విదేశీ క్రికెటర్లను బీసీసీఐ ఈసారి ఐపీఎల్ 2025 ఆటగాళ్ల మెగా వేలానికి దూరం పెట్టిన సంగతి తెలిసిందే. ఆ జాబితాలో జోఫ్రా ఆర్చర్, మార్క్‌వుడ్ సైతం ఉన్నారు. సౌదీ అరేబియా రాజధాని జెడ్డా వేదికగా ఐపీఎల్ ఆటగాళ్ల వేలం ఈ నెల 24 నుంచి ఆరంభం కానుంది. రెండు రోజుల పాటు జరిగే వేలంలో.. తాజాగా జోఫ్రా ఆర్చర్ పేరును తిరిగి చేర్చినట్టు సమాచారం. ఈ మేరకు ఫ్రాంచైజీలకు ఐపీఎల్ నిర్వాహకులు సమాచారం అందించారు. రూ. 2 కోట్ల కనీస ధరతో ఫాస్ట్ బౌలర్ల సెట్‌లో ఆర్చర్ వేలంలోకి తొలి రోజే రానున్నాడు. 2022 వేలంలో ఆర్చర్‌ను రూ. 8 కోట్ల ధరకు ముంబయి ఇండియన్స్ తీసుకుంది. యుఎస్ బౌలర్ సౌరభ్ నేత్రావల్కర్, ముంబయి ఆటగాడు హార్దిక్ తోమారెలు సైతం వేలంలో జాబితాలోకి వచ్చారు. దీంతో వేలంలో రానున్న ఆటగాళ్ల సంఖ్య 576కు పెరిగింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066